RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 67 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 30 శుక్రవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు పొజిషన్ చూపించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వినతి సమర్పించిన మాజీ మంత్రి,ప్రస్తుత ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు,మే 29(నగరనిజం): బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు పొజిషన్ చూపించాలని మాజీ మంత్రి,ప్రస్తుత ఎమ్మెల్యే పి.సబిత ఇంద్రారెడ్డి ఇబ్రహీంపట్నం,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి,జైపాల్ యాదవ్ లతో కలిసి గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి వినతి సమర్పించారు.సబితారెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం హయాంలో కందుకూరు మరియు కొత్తగూడ గ్రామ పంచాయతి పరిధిలో సర్వే నంబర్ 788,107 లలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని,అట్టి లబ్ధిదారులకు పొజిషన్ చూపించాలని ఆమె కలెక్టర్ కు సూచించారు.లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందచేయడం లేదని ఆమె ఆరోపించారు. నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన వారికి పొజిషన్ చూపెట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.నెరవేరని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురవుతుందని తెలిపారు.ఈసందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ తొందర్లోనే ఇట్టి సమస్యకి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.కలెక్టర్ ని కలిసిన వారిలో కందుకూరు మండల ఎంపిటిసిల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగాపురం లక్ష్మీనర్సింహా రెడ్డి,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వే బేస్ టెక్నాలజీ గ్లోబల్ వార్మింగ్‌లో మాచ సత్య నారాయణకు గౌరవ డాక్టరేట్




హైదరాబాద్ మే 29 (నగరనిజం న్యూ స్) వాతావరణ మార్పులో వే బేస్ టెక్నాలజీ గ్లోబల్ వార్మింగ్ సహజ మార్గం భూమి నుండి సన్ లైట్ ఆవిష్కరించి నందులకు గాను డాక్టర్ మాచ సత్య నారాయణను అమెరికన్ కౌన్సిల్ విశ్వవిద్యాలయం ఆతను చేస్తున్న సామాజిక సేవకు గాను గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా సన్ లైట్ టీం ను విశ్వవిద్యాలయం అభినందించింది ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్‌లోని తన ఇంట్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కేవి శ్రీధర్ శాలువాతో ఘనంగా సత్కరించారు.

## సామాజిక ఉద్యమంలా వన మహోత్సవాన్ని నిర్వహిద్దాం

- పచ్చని తోరణంలా తెలంగాణ వికసించాలి
- వేముల మహేందర్ గౌడ్ పిలుపు



జయశంకర్ భూపాలపల్లి మే 29 (నగరనిజం న్యూస్)జూన్ మొదటి వారం నుంచి పెద్ద ఎత్తున మొక్కలు నాటి అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పకడ్బందీ కార్యాచరణ రూపొందించారని, అందులో భాగంగానే గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై..సామాజిక ఉద్యమంలా వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసి..పచ్చని తోరణంలా తెలంగాణ వికసించేలా కృషి చేద్దామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొక్కలే మనిషికి జీవనాధారమని, అలాంటి మొక్కలను నాటి..రేపటి తరానికి భవిష్యత్తును అందించే క్రమంలో మంత్రి కొండా సురేఖ ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. నేడు కాలుష్యం అధికమై ఓజోన్ పొర రంధ్రం పడడంతో తెలంగాణలో విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు ఒక యజ్ఞంలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి..కాలుష్య నివారణకు కృషి చేసేందుకు ముందుకు రావాలన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వండి

- హైదరాబాద్‌లో చెత్త కుప్పల సమస్యపై తీవ్ర ఆవేదన,
- తెలంగాణ సర్కారుకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి.
- జూన్ -5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య డిమాండ్లు విడుదల.



హైదరాబాద్, మే 29 (నగరనిజం న్యూస్ )బీ:"విశ్వనగరం", "స్వచ్ఛ నగరం"గా ప్రకటించబడిన హైదరాబాద్ మహానగరం, ఇప్పుడు చెత్త కుప్పలతో అస్తవ్యస్తంగా మారింది. ఈ పరిస్థితిపై "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య ప్రభుత్వం, పౌరులతో కలిసి తక్షణ చర్యలు తీసుకోవాలని పలు కీలక డిమాండ్లు విడుదల చేశారు.

**"చెత్త రోడ్లపై వేసే హక్కు ఎవరిచ్చారు?"**

"అధికారులు 'స్వచ్ఛ హైదరాబాద్' గురించి మాట్లాడుతున్నారు, కానీ నిజానికి ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, దుర్గంధం, రోగాల విజృంభణ తప్ప మరేమీ కనిపించడం లేదు" అని ఆయన విమర్శించారు. GHMC ఇంటింటికీ తడి, పొడి చెత్త సేకరణ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు విఫలమవుతోందని, ఇది పర్యావరణ చట్టాల ఉల్లంఘన అని ఆయన స్పష్టం చేశారు . అందుకు పలు డిమాండ్ లు చేశారు. కఠిన చట్టాలు పటిష్ట అమలు చేయాలి ?. చెత్తను బహిరంగంగా పారవేసే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి. జరిమానాలు మాత్రమే కాకుండా, పునరావృతంగా ఉల్లంఘించేవారికి కఠిన శిక్షలు విధించాలి. ప్రస్తుతం GHMC ఈ-చలాన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు బలహీనంగా ఉంది .

**పౌరుల బాధ్యత: అపార్ట్‌మెంట్లలో తప్పనిసరి చెత్త డబ్బాలు**

ప్రతి కుటుంబం తమ చెత్తను ఇంట్లోనే నిల్వ చేసుకోవాలి. అన్ని అపార్ట్‌మెంట్ సముదాయాలు తమ ప్రాంగణంలో మూతగల చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలి. ఇది రోడ్లపై చెత్త వేయడాన్ని తగ్గిస్తుంది .

**ప్రభుత్వ చిత్తశుద్ధి సామాజిక బాధ్యత.**

పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకోవాలి. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, సమస్యలను నేరుగా పరిష్కరించాలి . ప్రజల ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణ కోసం స్థిరమైన చర్యలు తీసుకోవాలి . పర్యావరణ దినోత్సవం సందర్భంగానైనా హైదరాబాద్‌ను నిజంగా "స్వచ్ఛ నగరం"గా మార్చాలంటే, ప్రభుత్వం, పౌరులు కలిసి పనిచేయాలని రంగయ్య పిలుపునిచ్చారు. "చెత్త సమస్య పరిష్కారం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి సహకారం అవసరం" అని ఆయన పేర్కొన్నారు. కౌన్సిల్ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





కొల్లాపూర్ మే28( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)పెద్దకొత్తపల్లి మండలం మర్రికల్ గ్రామానికి చెందిన ఎండి నిరంజన్ ప్రమాదవశాత్తు క్రింద పడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసి నేడు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఎండీ నిరంజన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంనికి చెందిన శాంతమ్మ అనారోగ్యం తో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# అసత్పూర్ భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలి



కొల్లాపూర్ మే28( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్ర) వర్ధ పర్వతాలు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు మాట్లాడుతూ... ఎర్రగుంట భూములు దాదాపుగా 40 సంవత్సరాల నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేదలు సాగు చేస్తా అన్నారు భూములకి పట్టా ఇవ్వాలని అసత్పూర్ భూముల రైతులకు సాగు చేస్తున్నట్టు రైతందానికి అందరికీ పట్టాలి ఇవ్వాలని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజల్ని సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివవర్మ, జిల్లా కమిటీ సభ్యులు ఎం తారా సింగ్ మండల కమిటీ సభ్యులు బి బాల పీర్, ఎండి సలీం, అశోక్, కిరణ్ కుమార్, బత్తిని రాజు, మధు, రామకృష్ణ, అసత్పూర్ రైతులు బాలు నాయక్, బాలస్వామి, వెంకటస్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయానికి లక్ష రూపాయలు విరాళం అందజేత



- ప్రముఖ వ్యాపార వేత్త ఇనకొండ చంద్రా రెడ్డి

మర్కుక్ మండలం , మే,29,(నగరనిజం) :మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ముదిరాజుల సంఘం ఆద్వర్యంలో కనకదుర్గమ్మ ఆలయాన్ని నూతనంగా నిర్మించారు.ఆలయ అభివృద్ధి పనుల కొరకు ప్రముఖ వ్యాపార వేత్త ఇనకొండ చంద్రా రెడ్డి, వారి కూతురు ప్రణీత రెడ్డిలు గురువారం ఆలయ నిర్వహకులకు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల కనకయ్య ముదిరాజ్,మహేష్,సుధాకర్ , రాజు,లక్ష్మణ్ ,తదితరులున్నారు.

# ఫార్మాసిటీ రైతుల సమస్యలు పరిష్కరించండి

- ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి
- రైతుభరోసా, రైతుభీమా పథకాలను వర్తింపజేయాలి
- మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి బీఆర్ఎస్ నేతల వినతి



ఇబ్రహీంపట్నం, మే 29 ( నగరనిజం ) : ఫార్మాసిటీ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫార్మాసిటీ రైతులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి జిల్లా బీఆర్ఎస్ నేతలు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఫార్మాసిటీ భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. రైతులకు ప్లాట్ల పోజీషన్ చూపించాలన్నారు. రైతుల అంగీకారం లేకుండా టీజీఐఐసీ పేరిట ఆన్లైన్ లో నమోదైన భూమిని వెంటనే తిరిగి రైతుల పేరిట మార్చాలన్నారు. రైతు భరోసా, రైతు భీమా పథకాలను వర్తింపజేయాలన్నారు. భూములు కోల్పోయిన రైతులకు మొత్తం భూమికి న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బలవంతపు భూ సేకరణను వెంటనే ఆపాలని కోరారు. ఫ్యూచర్ సిటి, ఫోర్త్ సిటీ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. ఫార్మాలో భూములు కోల్పోయిన రైతులకు పూర్తి న్యాయం చేయాలని కోరారు. ఫార్మాసిటీ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరలో ఫార్మాసిటీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కర్నాటి రమేష్ గౌడ్, భాష, రాంరెడ్డి, ప్రభాకర్, గంగాపురం లక్ష్మి నరసింహ రెడ్డి, రాజు నాయక్, గోవర్ధన్ నాయక్, శేఖర్ గుప్తా, సాయికిరణ్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, మెరుగు రమేష్, కందుకూరి సాయి, శ్రీధర్ రెడ్డి, హాబీబుద్దీన్, ఫార్మా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గతంలో బీసీ , మైనార్టీలకు కేటాయించిన ప్లాట్లు ఇప్పించండి

- కౌకుంట్ల మండల తాహసిల్దార్ సుందర్ రాజుకు వినతిపత్రం అందజేసిన బాధితులు



మే 29 (నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంకు చెందిన 206 పాట్లుకు సంబందించిన భూదానం చేసిన వారికీ డబ్బులు అందడం జరిగింది.కావున మా ప్లాట్లను మాకు కేటాయించండి అని కౌకుంట్ల మండల తహసిల్దార్ సుందర్ రాజుకు,గ్రామస్తులు మరియు బాధితులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో సర్వేనెంబర్ 435/ నెంబర్ లోగల గ్రామానికి చెందిన బీద,బీసీ,మైనార్టీ కులాలకు చెందిన అర్హులకు 206 ప్లాట్ లను కేటాయించడం జరిగింది.అప్పుడు భూదానం చేసిన వారికి ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో డబ్బులు వచ్చాయి.కానీ భూమికి సంబంధించిన వారు హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి ఒక ఆర్డర్ కాపీ తెచ్చుకొని ఆ భూమి మాది అని భూమి సాగు చేసుకుంటున్నారు.ఈ భూమిని కౌకుంట్ల గ్రామస్తులతో పూర్తి విచారణ జరిపించి,పాస్ పుస్తకాలు ఇవ్వాలని,బీసీలకు,మైనారిటీలకు న్యాయం చేయాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కేబీఆర్ గౌడ్,నీలి ఆంజనేయులు,షేక్ అబ్దుల్ జాంగిర్,కురవ రవి,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో మలినాలను కడిగించడమన్నది దారుణం

- ఇది అమానవీయ చర్య.
- మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్



హైదరాబాద్ మే29 (నగరనిజం న్యూస్) దళితులు, గిరిజనుల పట్ల బీఆర్ఎస్ పార్టీ వ్యవహరించిన విధంగానే కాంగ్రెస్ పార్టీ కూడా పరిపాలన కొనసాగిస్తోందని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ విమర్శించారు.గురువారం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ దళితులు, గిరిజనులనుకేవలం వారిని ఓటు బ్యాంకుగా చూస్తోంది తప్ప వారికి కల్పించాల్సిన హక్కులు, సంక్షేమాన్ని అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని,వేల కోట్లతో బ్రహ్మాండంగా పాఠశాలలు నిర్మిస్తామని ప్రకటించిన ప్రభుత్వం, చేతల్లో మాత్రం ఏమీ చేయలేదు."ఎక్కడ వేసిన గొంగలి అక్కడే" అన్నచందంగా రాష్ట్రంలో కిరాయికి తీసుకున్న పాత భవనాల్లోనే గురుకుల హాస్టళ్లు కొనసాగుతున్నాయన్నారు.కొత్త విద్యాసంవత్సరం మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్నా, హాస్టల్ విద్యార్థులకు సంబంధించిన బిల్లులు, పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు పంపినప్పటికీ, వాటిని విద్యార్థులకు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని దుయ్యబట్టారు.పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలను చదువు కోసం గురుకుల విద్యాలయాలకు పంపితే... అక్కడ అధికారులే వారికి చీపుర్లు చేతిలో పెట్టి, టాయిలెట్లు, రూములను విద్యార్థులే శుభ్రం చేసుకోవాలని ఆదేశిస్తున్నారు.అభంశుభం తెలియని విద్యార్థులతో మలినాలను కడిగించడమన్నది దారుణం. ఇది అమానవీయ చర్య.స్వాతంత్ర్యం రాకముందు మలినాలను దళితులు తీసుకెళ్లే వ్యవస్థ ఉండేది. ఇప్పుడు అదే పద్ధతిని కొనసాగించడం దారుణం.ఈ తతంగాల వల్ల విద్యార్థులు అంటురోగాలు, అనారోగ్యాలు పాలవుతుండడమే కాక, ఆత్మన్యూనత భావానికి లోనవుతున్నారన్నారుఈ ప్రభుత్వం దళిత సంక్షేమంపై వివక్ష చూపుతోంది.దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు.దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువతకు.. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ. 1.5 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ. 2 లక్షల లోపు ఆర్థిక సాయం హామీ అమలుకు నోచుకోవడం లేదన్నారు.తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు రాజీవ్ యువ వికాసం పథకం అనే స్కీమ్‌ను ప్రకటించింది. కానీ ఇప్పటివరకు దానికి సరైన దిశ లేదని స్పష్టంగా కనిపిస్తోందన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను రద్దు చేసి, షెడ్యూల్డ్ కాస్ట్ అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన రూ. 60,000 కోట్లను బ్యాక్‌లాగ్‌గా చూపించి... అదే నిధులతో 'దళితబంధు' స్కీమ్ పేరుతో ప్రచారం చేసిందని,హుజురాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా దళితబంధు పేరుతో హడావుడి చేసి, రూ. 20,000 కోట్లను ఖర్చు చేసినట్టు చూపించి మాయ చేశారనిఆరోపించారు.గత బడ్జెట్‌లో దళితుల కోసం కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయకుండా, దళిత వాడల్లో రహదారులు, మంచినీరు వంటి ప్రాథమిక సదుపాయాలను కూడా కల్పించకుండా అన్యాయంగా వ్యవహరించారన్నారు.చట్టపరంగా దళితులకు ఖర్చు చేయాల్సిన నిధుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తీరుగా వ్యవహరిస్తోంది.దళితుల కోసం కేటాయించిన నిధులను వేరే స్కీములకు మళ్లించి, 'రాజీవ్ యువ వికాసం' పేరుతో కొత్త పథకాలను ప్రారంభిస్తున్నారని విమర్శించారుదళితుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ నుంచి ఎంత మేర నిధులను ఖర్చు చేశారన్న విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కుమార్ డిమాండ్ చేశారు.ప్రత్యేకంగా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎడ్యుకేషన్ మినిస్టర్ గానూ ఉన్న నేపథ్యంలో, గురుకులాల్లోని పరిస్థితులపై సమీక్ష జరపాలని బిజెపి ఎస్సీ మోర్చా డిమాండ్ చేస్తోందన్నారు.గురుకుల హాస్టళ్లను బిజెపి ఎస్సీ మోర్చా తరపున ప్రత్యక్షంగా సందర్శించి, విద్యార్థుల వసతి, సౌకర్యాలపై నివేదిక తయారుచేసి జాతీయ ఎస్సీ కమిషన్‌కు, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమ పతకాలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

- "చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య "





మొయినాబాద్,28(నగరనిజం) :కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడం జరుగుతుందని చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని , పెద్దమంగళారం , అందాపూర్, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏం ఎల్ ఏ కాలే యాదయ్య పాల్గొని భూమి పూజ నిర్వహించారు.అందాపూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం పేదల పథకం అని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల పక్షంలో నిలవడి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం పేదలకు వరంలాంటిదన్నారు. ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిల్లర్లు మొదట లక్షరూపాయలు, ఆతరువాత లక్ష, ఆతరువాత రెండు లక్షలు చివరగా లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షలు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ పేరుతో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదని ఇతర పార్టీల నాయకులు విమర్శించకుండా పేదలు ఇండ్లు నిర్మించుకునేలా కృషి చేయాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే ఓర్వలేక ఆయా పార్టీలు విమర్శలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి కోసం ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వంతో సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దర్శన్, కార్పరేట్ సొసైటీ చైర్మన్ చేంద్ర రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తొక్కట్ట జంగయ్య, వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్లు జి.నరసింహా రెడ్డి, కొల్ల సిద్దయ్య నాయకులు మన్నె ప్రభాకర్ రెడ్డి, యువ నాయకుడు గొల్లపల్లి సాయిపల్ రెడ్డి,తూర్పు జితేందర్ రెడ్డి, కారొబర్ గోపాల్ చారి,సామ జగన్ రెడ్డి, మాడి దయాకర్ రెడ్డి, సకలిగూడెం రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కృష్ణ, రక్త మైసమ్మ దేవాలయ పూజారి అంజన్ శాస్త్రి, కిసాన్ సంగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్,రజక సంఘం ప్రెసిడెంట్ సాకలి శ్రీశైలం,ఏం డి ఓ సంధ్య , స్పెషల్ ఆఫీసర్ డా దేవి రెడ్డి, గ్రామ కార్యదర్శి కవిత, అంగన్వాడీ టీచర్లు స్వర్ణ లత, సరస్వతి వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గండిచెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహా
- హయత్ నగర్ డిపో అధికారులకు సీపీఐ(ఎం) వినతి



ఇబ్రహీంపట్నం, మే 29 ( నగరనిజం ) : గండి చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహా కోరారు. గురువారం అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని గండి చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని హయత్ నగర్ డిపో అధికారులకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గండి చెరువుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు సరైన సమయానికి పాఠశాలకు, కళాశాలలకు వెళ్ళలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు స్పందించి గ్రామానికి ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సులను కేటాయించాలని కోరారు. బస్సు సమస్యను పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిపో అధికారులు బస్సుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీరాం మూర్తి, మాల్యాద్రి, మహిళలు భాగ్యలక్ష్మి, అనిత, అన్నపూర్ణ రాణి, భార్గవి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీడ్స్ ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీ కార్యక్రమం



వర్గల్ మండలం, మే,29,(నగర నిజం): గౌరవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శేషయననకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలికుళ్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు.ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు,ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.తనిఖీలలో గౌరారం ప్రొబిషనరీ ఎస్ఐ కీర్తిరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తొగుట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె. నర్సింలు

- విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి
- అంకితభావంతో విధులు నిర్వహించాలి
- ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి
- గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి






తొగుట మండలం, మే,29,(నగరనిజం): పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారువర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి మాట్లాడుతూ రిసెప్షనిస్ట్ ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్ రావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిజిల్లాలో అక్రమ సంబంధ హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవితకాల జైలు శిక్ష

- ఎవరైనా నేరాలకు పాల్పడితే కఠినగా శిక్షలు తప్పవు ప్రజలు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దు
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



నిందితుడు వెంకటయ్య



నిందితురాలు మల్లమ్మ

**వనపర్తి జిల్లా: నగర నిజం మే 30**
**(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు )**

గోపాల్పేట్ మండలం తాడిపర్తి గ్రామం చెందిన అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామిని అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంటయ్య, మల్లమ్మ కలిసి రోకలి బండతో కొట్టి హత్య చేసిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తులకు ఆకునమోని మల్లమ్మ, చింతల వెంకటయ్యలకు జీవిత ఖైదు పాటు 14 వేల రూపాయలు జరిమానా విధించిన వనపర్తి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం ఆర్, సునీత గురువారం నాడు తేది:29-05-2025 నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.కేసు యొక్క వివరాలు గోపాల్పేట్ మండలం తాడిపర్తి గ్రామం అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామిని అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంటయ్య, మల్లమ్మ కలిసి హత్య చేశారు.మల్లమ్మ కొడుకు అయినా నరేందర్ తల్లి మల్లమ్మ మరియు వెంకటయ్య మీద 2021 సంవత్సరంలో మర్డర్ కేసు నమోదు చేయడం జరిగింది. మల్లమ్మ తన భర్తను మరియు అక్రమ సంబంధం పెట్టుకున్న వెంకటయ్యతో కలిసి రోకలిబండతో తలమీద మరియు శరీర భాగాల మీద కొట్టి చంపారని. ఆమె కొడుకు అయిన సాయికుమార్ తలపైన రోకలిబండతో కొట్టగా రక్త గాయాలు అయ్యాయి కొడుకు నరేందర్ యొక్క పిర్యాదు మేరకు అప్పటి గోపాల్ పేట్ ఎస్సై,రామన్ గౌడ్ కేసు నమోదు చేయగా అప్పటి వనపర్తి సీఐ,ప్రవీణ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు.దీనిలో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి వనపర్తి సీఐ,ప్రవీణ్ కుమార్, ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ,కృష్ణయ్య , ఎస్సై, నరేష్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి, హెడ్ కానిస్టేబుల్ కె, సత్యం, కోర్టు కానిస్టేబుల్, రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ,ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్, గోపాల్ రెడ్డి వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున ఈ రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి, ఎం ఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# కోనాయిగూడెం లో అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం: మే 29, ( నగరం నిజం ప్రతినిధి ):నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం రైతు వేదిక లో జరిగిన కార్యక్రమంలో కొనాయిగూడెం గ్రామానికి చెందిన అర్హులైన వారికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లపట్టాలను రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రజా ప్రభుత్వం లో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ శాఖమూరిరమేష్,కాంగ్రెస్ జిల్లా నాయకులుకొడాలి గోవిందరావు కొనాయిగూడెం మాజీ సర్పంచ్ తురక పాపయ్య కోనాయిగూడెం మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జంగా లక్ష్మీనారాయణ మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి గ్రామ శాఖ అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాసరావు కొమ్మినేని విజయబాబు పగడాల సైదులు వైస్ సర్పంచ్ వడ్లమూడి నరసయ్య ఆనం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ గౌడ్





ఖమ్మం: మే 29, ( నగర నిజం ప్రతినిధి ):స్థానిక బాలాజీ ఎస్టేట్స్ ఆఫీసులో తెలంగాణ గౌడ సంఘం , గోపా సంఘం ఖమ్మం జిల్లా గౌడ సంఘం ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రఘునాధపాలేం గ్రామంలో ఇచ్చిన 29 కుంటల స్థలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొసం జున్ నెలలో జరగాల్సిన శంకుస్థాపన కార్యక్రమం మరియు బహిరంగ సభను విజయవంతం చేయడానికి తెలంగాణ గౌడ సంఘం మరియు గోపా , ఖమ్మం జిల్లా సమన్వయంతొ సన్నాహక సభను మాజీ ఎమ్మెల్సి బాలసాని లక్ష్మినారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సభ లో బాలసాని లక్ష్మినారాయణ గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతిని రక్షించడానికి , అభివృద్ధి బాట పట్టటానికి , జాతి పిల్లల భవిష్యత్తు కొసం గౌడ జాతి మొత్తం ఎప్పటికప్పుడు చైతన్యవంతం అవుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను చేజిక్కించు కొనేందుకు ఖమ్మం నగరంలో స్థలం కేటాయించినదని తెలిపారు . ఇప్పుడు ఆ స్థలంలో గౌడ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కొసం అడుగులు పడుతున్న సంగతి అందరి దృష్టిలో ఉన్నదే . ఈ నిర్మాణానికి వచ్చే నేల జూన్ మొదటి వారం కాస్త అటు ఇటుగా శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ , గౌరవనీయులు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , గౌరనీయులు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , గౌరనీయులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , గౌరనీయులు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కూమార్ గౌడ్ , గౌరనీయులు తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లే లక్ష్మణ్ గౌడ్ మరియు గౌరవనీయులు తెలంగాణ గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ పాల్గొనే అవకాశాలు ఉన్నాయి తెలిపారు . జరుగబొయె గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకొవడానికి అందరూ సహకరించాలని కొరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లె లక్ష్మణ్ గౌడ్ చింతలపాటి వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి నేహ్రు గౌడ్ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి గౌడ్ గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్ గుడిద శ్రీనివాస్ గౌడ్ మార్కం లింగయ్య గౌడ్ గండు యాదగిరి గౌడ్ పొతగాని వెంకన్న గౌడ్ అమరగాని వెంకన్న గౌడ్ బొడపట్ల వెంకన్న గౌడ్ బిచ్చాల తిరుమల రావు గౌడ్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ యరకల సైదులు గౌడ్ తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్ మరియు ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుండి గౌడ మరియు గోపా సభ్యులు పాల్గొన్నారు

# బద్దల.త్రిషకు నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





ఖమ్మం: మే 29, ( నగర నిజం ప్రతినిధి ):ఏదులాపురం మున్సిపాలిటీ ఎదులాపురం కి చెందిన బద్దల.శ్రీను కుమార్తె బద్దల.శిరీష (16),ఈ రోజు ఉదయం వారి స్వగృహం లో గుండెపోటు తో మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల.శ్రీను, ఏపూరి.ఉపేందర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి స్వాగతం పలికిన కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ



ఖమ్మం: మే 29, ( నగర నిజం బ్యూరో ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో లైన్స్ క్లబ్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కేయచ్చు స్వాగతం పలికిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుతెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఎస్సీ దళిత వాడలనుగ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చెయ్యాలని మెమోరాండం ఇచ్చి విజ్ఞప్తి చేసినారు మంత్రి గారు స్పందించిముఖ్యమంత్రి దృష్టికు తీసుకు వెళ్తానని తెలిపారు వారికీ కృతజ్ఞతలు తెలు తెలిసిన దళిత సంఘాల నాయకులు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ బొమెర శ్రీను షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా దళితులను అధికారానికి దూరంగా విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో వివక్ష చూపిస్తూ అభివృద్ధికి మూసుకొని దళిత వాడలను ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ దళితవాడల అభివృద్ధికి ఉపయోగపడేలా భవిష్యత్తు రోజుల్లో దళితవాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయటం వలన అభివృద్ధి జరుగుతుందని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో కుక్క ముడి సంపత్ దేవరకొండ కిరణ్ ఎనగంటి శ్రీనివాస్ రాచమల్ల నరసయ్య ఉండేటి దేవరాజ్ కండె రాములు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జంతు దాడిలో మేక మృతి..



చౌడాపూర్ మండల ప్రతినిధి మే 29(నగర నిజం ):గుర్తుతెలియని జంతు దాడిలో మేక మృతి చెందిన ఘటన చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.గ్రామనికి చెందిన సంటి అంజయ్య రోజులాగే ఉదయం పొలానికి వెళ్ళగా మేక రక్తపుమడుగులో కన్పించడం జరిగింది.ఏదో గుర్తుతెలియని జంతు దాడిలో మేక మృతి చెందినట్లుగా తెలుసుకుని వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారన్ని అందించాడు.చుట్టూ ముట్టు పొలాల దగ్గర ఉన్న రైతులు చిరుత పులి వేటాడిందేమో అనే అనుమానంతో భయపడ్డారు.అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని జంతు కళేబరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... స్థానికులు తిరగడంతో పాదముద్రలు చెదిరిపోయాయని,చిరుత పులి ఇంత క్రూరంగా తినదని మరి ఏదైనా గుర్తు తెలియని జంతువు దాడి చేసిందన్నారు.

# పిల్లలందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించండి

- ఖమ్మం నగర నమోదు ప్రచార జాతా ను ప్రారంభించిన టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల. సత్యనారాయణ





ఖమ్మం: మే 29, ( నగర నిజం బ్యూరో ):టిఎస్ యుటిఎఫ్ నగర కమిటీ చేపట్టిన ఎన్రోల్మెంట్ ప్రచార జాతాను స్థానిక జడ్పీ సెంటర్ వద్ద టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల. సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి గురువారం నాడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కస్తాల.సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, నాణ్యమైన, విలువలతో కూడిన, సమానమైన విద్య ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తారని, ప్రైవేటు పాఠశాలల కోసం మీరు వెచ్చిస్తున్న డబ్బులను ఆదా చేసుకోండి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజలందరూ చెల్లిస్తున్న పన్నుల ఆదాయాలతోనే నడుస్తున్నాయని అవి ప్రజలందరి ఉమ్మడి ఆస్తులని ఆ ఆస్తులను కాపాడుకోవాలంటే పిల్లలను అందులో చేర్చే బాధ్యత కూడా ప్రజలదేనని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా కల్పించిందని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను చేర్చి సౌకర్యాలను వినియోగించుకోవాలని, మన బడులను మనమే కాపాడుకోవాలని తెలియజేశారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఒత్తిడి లేని విద్యను అందిస్తారని తల్లిదండ్రులందరూ విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా యుటిఎఫ్ ప్రచార జాతా కార్యక్రమం తీసుకుందని ఉపాధ్యాయులం కష్టపడి క్రమశిక్షణగా పని చేస్తామని, ఎక్కువ సమయాన్ని విద్యార్థులకు కేటాయించి నాణ్యమైన విద్య అందిస్తామని, విద్యార్థుల చదువులకు గ్యారెంటీగా ఉంటామని తల్లిదండ్రులకు హామీ ఇస్తున్నామని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగి ఉండాలని కోరారు. ప్రభుత్వం నర్సరీ ,కేజీ క్లాసులు ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం, విశ్వాసం కలిగే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి. వెంకన్న మాట్లాడుతూ నగరంలో రమణగుట్ట, పార్సి బంధం వికలాంగుల కాలనీ 3 టౌన్ ఏరియా టేకులపల్లి ఖానాపురంలలో ప్రచార జాత నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉద్దండ్ షరీఫ్, శ్రీనివాస్, శ్యామ్ కుమార్ ,రోజా, నరసింహారావు, సాంబమూర్తి ,రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని



మెదక్ బ్యూరో/ నగర నిజం:మనోహరాబాద్ మండల్ సబ్ ఇన్స్పెక్టర్ కి గోమాతలని కాపాడాలని,చెక్ పోస్ట్ లు కట్టుదిట్టాం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు పాగాలా అజయ్, కొల్తూరి నరేష్ గౌడ్,మనోహరాబాద్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్,కాళ్ళకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, ఎర్ర కృష్ణ, సాయి కిరణ్ గౌడ్,సందా ప్రవీణ్ యాదవ్,ప్రణయ్, చల్ల నరేందర్,రచ్చ శ్రీకాంత్,పంది నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# కేషన్ ఇండస్ట్రీస్‌లో నలిన్ కుమార్ అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి

- నేర స్థలాన్ని పరిశీలించిన తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ ,తూప్రాన్ సిఐ రంగాకృష్ణ



మెదక్ బ్యూరో/నగరనిజం : కాళ్ళకల్ గ్రామ శివారులోని కేషన్ ఇండస్ట్రీస్ లో నలిన్ కుమార్ అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉండడం జరిగింది వివరాలు తెలుసుకునేగా చనిపోయిన వ్యక్తితోనే వచ్చిన మరొక వ్యక్తి చంపినట్లుగా తెలియచున్నది అతని పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉన్నది.తూప్రాన్ సిఐ రంగాకృష్ణ , మరియు తూప్రాన్ డిఎస్పి సార్ నరేందర్ గౌడ్ నేరస్థలాన్ని విజిట్ చేయడం జరిగింది అని, క్లూస్ టీం ఇన్వెస్టిగేషన్ చేయడం జరుగుతుందని ఎస్సై సుభాష్ గౌడ్ మీడియాతో ప్రకటనలో తెలిపారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో నగర నిజం, 29 మే, 2025 ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి సారించాలన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని, గంజాయి, మత్తు పదార్థాలు దరిచేరకుండా కళాశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యాధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు గురించి తెలియజేసేలా పోలీస్ యంత్రాంగం తరపున కృషి చేస్తున్నామన్నారు. నిరంతర తనిఖీలు నిర్వహించి గంజాయి మత్తు పదార్థాల రవాణాను అరికడుతున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ రెవిన్యూ ,పోలీస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఐఐఐటి కళాశాలను మంజూరు చేసి జీవో విడుదల చేసినందున

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



మహబూబ్ నగర్ జిల్లాబీనగర నిజం మే 30 (ప్రతినిధి ఎర్ర మన్ను బాలరాజు) జిల్లాఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు పాలమూరులోనే విద్యాబోధన అందించే విధంగా ఉమ్మడి పాలమూరు జిల్లా జాతీయ రహదారి పక్కన దివిటిపల్లి దగ్గర ట్రిబుల్ ఐటీ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేస్తూ గురువారం నాడు జీవో ఎమ్ ఎస్ నే%శీ% 24ను జారీ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వాకిటి శ్రీహరి ముదిరాజ్, తూడి మేఘారెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, చిట్టెం పర్ణికరెడ్డిలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ఆయన ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దివిటిపల్లి దగ్గర ట్రబుల్ ఐటీ నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు వారు పేర్కొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారుట్రిబుల్ ఐటీ మంజూరుకి సహకరించిన రాష్ట్ర ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి కి, ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలియజేశారుఉమ్మడి పాలమూరు జిల్లాలో ట్రిబుల్ ఐటీ నిర్మాణం చేపడితే ఉన్నత విద్యను అభ్యసించే నిరుపేద విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రోడ్డు భద్రతను మెరుగుపరచడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు కలెక్టర్

- రోడ్డు భద్రతా నియమాలను కఠినంగా అమలు
- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ బ్యూరో/ నగర నిజం:29-05-2025సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి నెలవారి సమీక్ష. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా రహదారి భద్రత ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ నేషనల్ హైవే ద్వారా చేపట్టే ప్రణాళికలను చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరోడ్డు భద్రతపై ప్రమాదాలు నివారణ ప్రజలను రక్షించడంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.రహదారి ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు కఠినంగా అమలు చేస్తున్నామని, తనిఖీలు నిర్వహిస్తూ వాహన చోదకులు నిబంధనలు పాటించాలని ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్, మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ నేషనల్ హైవే, పోలీస్ రెవిన్యూ, రవాణా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి





చైతన్యపురి / నగరనిజం :చైతన్యపురి డివిజన్ పరిధిలోని ద్వారకాపురం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ,ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సీనియర్ సిటిజెన్ సభ్యులకు ఎటువంటి సహకారం ఉన్నా ఎప్పటిలాగే తోడు ఉంటానని,అన్నారు, సీనియర్ సిటిజెన్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి సన్మానించడం జరిగింది.,ఈ కార్యక్రమంలో ప్రసాద్, పానకాలరావు, విశ్వనాధ్, రంగాచారీ, కల్లాధర్ రావు,బిఆర్ఎస్ నాయకులు రామ కృష్ణ, జలంధర్, నరేష్,సాయి, నవీన్, సింహాద్రి, డేవిడ్, చింటు, సమీర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# సన్న వడ్లకు బోనస్ రైతులకు వరం

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మెదక్ బ్యూరో/నగర నిజం: తేదీ 29-5-2025గురువారం సంగారెడ్డి జిల్లాసన్నా లకు బోనస్ రైతులకు వరం అని , గతం లో సన్నలకూ బోనస్ ఇవ్వలేదని, ప్రస్తుతం గతం కంటే భిన్నంగా ప్రభుత్వం సన్నలకు బోనస్ రూపంలో 1.72 కోట్ల రూపాయలు వెచ్చించి రైతులకు భారీ ఊరట కలిగించిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .జిల్లాలో రబి సీజన్ వడ్ల కొనుగోళ్ల వివరాలు గత మూడు సంవత్సరాలలో జరిగిన సేకరణలు మరియు చెల్లింపుల వివరాలు ఈ విధంగా వివరించారు:

- **2022-23:**

ధాన్యం సేకరణ: 78,824.660 మెట్రిక్ టన్నులు
చెల్లింపులు: ?129 కోట్లు
లబ్ధిదారులు: 12,913 మంది రైతులు
సన్నలకు బోనస్: జీరో

- **2023-24:**

ధాన్యం సేకరణ: 1,00,542.720 మెట్రిక్ టన్నులు
చెల్లింపులు: ?126 కోట్లు
లబ్ధిదారులు: 14,776 మంది రైతులు
సన్నలకు బోనస్: జీరో

- **2024-25**

ధాన్యం సేకరణ: 1,21,472.080 మెట్రిక్ టన్నులు
చెల్లింపులు: 237 కోట్లు
లబ్ధిదారులు: 19,166 మంది రైతులు
సన్నలకు అదనంగా బోనస్: 1.72 కోట్లు

ఈ సంవత్సరం జిల్లాలో గత సంవత్సరాలతో పోలిస్తే అత్యధికంగా ధాన్యం సేకరించడమే కాకుండా, రైతులకు అధిక మొత్తంలో చెల్లింపులు జరిగాయని కలెక్టర్ వివరించారు.ముఖ్యంగా సన్నలకు బోనస్ చెల్లించడం జిల్లా చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందన్నారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేస్తూ, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, తుది చెల్లింపుల వేగవంతత, మెట్రిక్ టన్నుల ప్రామాణిక సేకరణ వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం దృఢంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

# ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు..

- గల్లీలో వచ్చి తిడతారు..ఇదేనా మీ నైజంలి
- 370 ఆర్టికల్ ను రద్దుచేసి కాశ్మీర్ ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ లి
- మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమే.
- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్




హైద్రాబాద్ మే 29 (నగర నిజం న్యూస్ )ప్రగతి నగర్ లో నిర్వహించిన జైహింద్ ర్యాలీలో ముఖ్యమంత్రి ప్రసంగంపై మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ స్పందించారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కాశ్మీర్ సమస్య ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా ? అని ప్రశ్నించారుకాశ్మీర్కిస్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా ? ఆనాడు ఇందిరగాంధీ పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా ?అని ప్రశ్నించారు.370 ఆర్టికల్ ను రద్దుచేసి కాశ్మీర్ ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని అన్నారు మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమే. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ గారు పెద్దన్న పాత్రను పోషిస్తున్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోదీ అన్నారు.సమస్య పరిష్కరించడం ముఖ్యం.దేశభద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా ? ఢిల్లీలో వెళ్లి మోడీ గారిని పొగుడుతారు..గల్లీలో వచ్చి తిడతారు..కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు..మీరేమో తిడతారు..ఇదేనా మీ నైజం. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు.. అందుకేనా వారికి గుండె కోతనుమిగుల్చుతున్నారు.అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారు. గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారు.ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా.. ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారు.

# టాటా మని చారిటబుల్ ఆధ్వర్యంలో అన్నదానం



రంగా రెడ్డి మే 29 (నగర నిజం న్యూస్)హెల్ టాటా మని చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్పర్సన్ డాక్టర్ లయన్ లుర్దు జ్యోతి కాకుమాను ఆధ్వర్యంలో బహదూర్ పల్లి లోని మాత వృద్ధాశ్రమంలో వృద్ధులకు నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా ఆర్ఆర్ చికెన్ సెంటర్ ప్రారంభం

- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం





హయత్ నగర్, మే 29 (నగర నిజం): హయత్ నగర్ పరిధిలోని శివం హిల్స్, రోడ్ నెంబర్ 1, బచ్చన్ స్కూల్ సమీపంలో పులుసు రవి గౌడ్ నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ చికెన్ సెంటర్ గురువారం నాడు అట్టహాసంగా ప్రారంభమైంది. స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, నిర్వాహకులు పులుసు రవి గౌడ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, "బొమ్మల గుడి సమీపంలోని కాలనీ వాసులకు, ముఖ్యంగా శివం హిల్స్,వీరన్న గుట్ట ప్రాంత నివాసితులకు అతి చేరువలో ఉండే విధంగా ఆర్ఆర్ చికెన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయం" అని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిత్యావసర సేవలు ప్రజలకు అందుబాటులో ఉండటం ఎంత ముఖ్యమో నొక్కి చెప్పారు. "కొత్తగా ప్రారంభించిన ఈ సెంటర్, కస్టమర్లకు నాణ్యమైన చికెన్ ను అందించి వారి మన్ననలను పొంది, దినదిన అభివృద్ధి చెంది మరింత విస్తరించాలని, మరిన్ని సెంటర్ లను ఏర్పాటు చేయాలని" ఆయన ఆకాంక్షించారు. వ్యాపార అభివృద్ధికి స్థానిక సంస్థల నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్ఆర్ చికెన్ సెంటర్ నిర్వాహకులు పులుసు రవి గౌడ్ మాట్లాడుతూ, తమ సెంటర్ లో ఎప్పుడూ తాజా, శుభ్రమైన చికెన్ ను మాత్రమే అందిస్తామని, వినియోగదారుల ఆరోగ్యానికి, నాణ్యతకు తాము అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మచ్చ రవీందర్, ప్రారంభ రమేష్, సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి, నరసింహ, శివం హిల్స్ కాలనీ కమిటీ సభ్యులు, యజమాన్యం వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, వీరన్న గుట్ట ప్రాంత వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ నూతన చికెన్ సెంటర్ ఈ ప్రాంత ప్రజల చికెన్ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నారు.






# చంపాపేటలో నాగేశ్వర ఆయుర్వేదిక్ ఆసుపత్రిని ప్రారంభించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



నగర నిజం , ప్రతినిధి, చంపాపేట్ నగర నిజం /:ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్లో డాక్టర్ నాగేష్ ,సాయికుమార్,బాలకృష్ణ ల సంయుక్త నేతృత్వంలో నాగేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరై,హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయుర్వేదానికి పుట్టినిల్లు భారతదేశం.ఈనాటికి హిమాలయాల్లో అనేక ఔషధ మొక్కలు మానవ ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయన్నారు.వనమూలికలతోనే అనేక జబ్బులకు చికిత్స చేస్తున్నారు.నాగేశ్వర ఆయుర్వదిక్ హాస్పిటల్ ప్రాక్టికల్ గా ఉంటూ మంచి సేవలు అందించాలని కోరుకుంటునన్నారు.నాగేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ ఇది ఐదవ బ్రాంచ్ అని, తమ హాస్పిటల్ లో క్యాన్సర్ ఏ స్టేజిలో ఉన్న చికిత్స అందించి క్యాన్సర్ నుండి కాపాడుతామన్నారు.అంతేకాకుండా బ్యాక్ పెయిన్,నెక్ పెయిన్,డయాబెటిక్ పేషెంట్స్ కి కూడా చికిత్స చేయబడుతుందన్నారు.హాస్పటల్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, ఐఎస్ సదన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి,సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి,స్థానిక నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




# బంట్వారం నూతన ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన పాత్రికేయుడు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే29 నగర నిజం: వికారాబాద్ జిల్లా బంటారం మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన విమలని పబ్లిక్ న్యూస్ పాత్రికేయుడు నర్సింహులు గురువారం నాడు మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన విమలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా మండల శాంతి భద్రతల విషయం గురించి చర్చించడం జరిగింది, బంట్వారం మండల ప్రజలు, యూవకులు,మేము మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని వివరించడం జరిగింది. మండల ప్రజలు పాత్రికేయులు ప్రజా సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు మండల ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై విమల కోరారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ న్యూస్ జిల్లా రిపోర్టర్ కావలి నర్సిములు, ఎక్కెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక, తమిళనాడు, ఏపీలో ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా కార్యక్రమం





హైదరాబాద్/ నగర నిజం : ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్మెంట్ సహకారంతో ఐటిసి లిమిటెడ్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంను విజయవంతంగా ముగించింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ లీడ్ డాక్టర్. అగాథ బెట్సీ, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్ మెంట్ డైరెక్టర్ డాక్టర్. శంతను శర్మ మాట్లాడుతూ... అక్టోబర్ 2024లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధుల (ఐడీడీ)పై చైతన్యం కలిగించే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాల్లోని 30 జిల్లాల్లో ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతులను గురించి ప్రచారం చేస్తోందన్నారు.కేవలం ఏడు నెలల స్వల్ప కాలంలో, కార్యక్రమం తన ప్రారంభపు లక్ష్యాన్ని అధిగమించిందని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, యుక్త వయస్సు బాలికలు మరియు బాలురు సహా 7.5 లక్షల ప్రజల పై వినూత్నమైన మరియు పెద్ద ఎత్తున ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా సానుకూలంగా ప్రభావం చూపించిందన్నారు. అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధులు, అయోడిన్ ప్రయోజనాలు, ఇతర కీలకమైన సూక్ష్మ పోషకాలు, సమగ్రమైన పౌష్టికాహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతుల గురించి విస్తృతంగా చైతన్యం కలిగించడానికి ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం రూపొందించబడిందన్నారు. దీనిని అమలు చేయడంలో భాగంగా శాశ్వతంగా ప్రవర్తనలో మార్పు కలగడం మరియు ఆరోగ్య ఫలితాల గురించి సమాజాలు బాధ్యతవహించడం నిర్ధారించడానికి ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన కలిగించడం, సాంస్కృతికపరమైన జోక్యాలు, సాంకేతిక ఆవిష్కరణ మరియు సామర్థ్య రూపకల్పనల మిశ్రమంతో దృఢంగా, పలు రకాల విధానాలతో రూపొందించబడిందన్నారు.పాఠశాలల్లో 48 స్మార్ట్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 42 వాల్ పెయింటింగ్స్, విద్యార్థులతో కూడిన 67 పాఠశాల అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయని, పోషకాహారం పై డిజిటల్ అభ్యాసనలు ప్రారంభించబడ్డాయన్నారు. 33 సమావేశాల్లో 5,462 మంది ఫ్రంట్ లైన్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడింది అన్నారు. అయోడిన్ మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం గురించి ముందస్తుగా రికార్డ్ చేసిన ఆడియో సందేశాలు 48,000 మందిలో వ్యాప్తి చేయబడగా, షార్ట్ టెక్స్ట్ మెసేజ్లు 39,000 మందికి పైగా ప్రజలకు పంపించబడ్డాయని చెప్పారు.

# వీక్షిత్ కృషి సంకల్ప అభియాన్ ప్రారంభం






రంగారెడ్డి / హైదరాబాద్/ నగరనిజం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీక్షిత్ కృషి సంకల్ప అభియాన్ మే 29, 2025న రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చౌదర్‌పల్లిలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. చౌదర్‌పల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, సమాజ నాయకులు పాల్గొన్నారు.కేంద్ర కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తి పెంపుదల, రైతులకు సాంకేతిక సహాయం అందించడం, స్థిరమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా వీక్షిత్ కృషి సంకల్ప అభియాన్‌ను చేపట్టినట్లు తెలిపారు. రైతులకు శిక్షణ, ఆర్థిక సహాయం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరువ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం అని పేర్కొన్నారు. పిఏసిఎస్ చైర్మన్ టి. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలకు పరిష్కారం చూపడంలో ఈ అభియాన్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. వ్యవసాయ సహాయ డైరెక్టర్ శ్రీమతి ఎం. సుజాత మాట్లాడుతూ, రైతులు సవాళ్లను ఎదుర్కొనే విధానంలో ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మూడు బృందాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. యాచారం మండలంలోని చౌదర్‌పల్లి, గునేగల్, గడ్డమాలయ్యగూడ, మంచల్ మండలంలోని చిత్తాపూర్, చంద్‌ఖంగుడ, అస్మత్‌పూర్, ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం, పోల్కంపల్లి, ముక్కునూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. పంటల నిర్వహణ, ఖరీఫ్ పంటల కోసం సాంకేతిక పరిజ్ఞానం, ఎరువుల సమతుల్య వాడకం, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఒడిశాలోని పూరిలో ఈ దేశవ్యాప్తంగా ప్రారంభమైన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో ప్రసారం చేశారు. కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, రైతులతో నేరుగా పని చేయడం, శాస్త్రవేత్తల పరిశోధనలు క్షేత్ర స్థాయికి తీసుకురావడం ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త దారులను తెరుచుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు డాక్టర్ బి. భార్గవి, ప్రియా పి. గురవ్, డాక్టర్ డి. సుధీర్, డాక్టర్ ఎస్. విజయ్ కుమార్, శ్రీ జి. శ్రీకృష్ణ, డాక్టర్ గౌతమ్ చౌహాన్, డాక్టర్ ఎస్. దిలీప్ పాల్గొన్నారు. మొత్తం 609 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతుల సమస్యల పరిష్కారానికి శాస్త్రవేత్తలు కృషి చేయాలని మరియు ప్రభుత్వ పథకాలు, సాంకేతికతలపై అవగాహన పెంచేలా చూడాలని ఈ కార్యక్రమంలో స్పష్టం చేశారు.

# కల్వకుర్తి నియోజకవర్గం లో పిలిస్తే పలికే ప్రజా నాయకుడు నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచే

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ -తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి: నగర నిజం మే 30 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ): కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల పక్షాన నిలబడి ప్రజాసేవకుడిగా ముందుకు నడుస్తున్న ఉప్పల చారిటబుల్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేదలకు అండగా నిలిచే ప్రజా నాయకుడు పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం మాడ్గుల మండలం అందుగుల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన పరుశుద్ధ కార్మికురాలు పోతులపల్లి అరవింద వెంకటయ్య గార్ల కూతురి వివాహానికి ఉప్పల చారిటబుల్ ట్రాస్ట్ చెర్మెన్ మరియు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం కింద 10వేల రూపాలయాలు అందించారు అరవింద వెంకటయ్య ట్రస్ట్ చైర్మన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పాల్గొన్నవారు తెలంగాణ మాలి దశ ఉద్యమ బి ఆర్ ఎస్ నాయకులు చిత్తాపురం అనిల్,తలకొండ పల్లి బి ఆర్ ఎస్ సినియర్ నాయకులు శ్రీశేలం గౌడ్ , మాడ్గుల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెల్గమల వంశీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లికట్ట గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ చేసిన

- ఉప్పల చారిటబుల్ ట్రస్టు బృందం





కల్వకుర్తి: నగర నిజం మే 30 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు ) : కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో గురువారం నాడు ఆదేశం మేరకు ఎల్లికట్ట గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాకాల భీమయ్య,జంగం ప్రభు,బలగం కేశవులు,నూకం వెంకటయ్య, మట్ట నాగేష్,పూడూరు పెంటయ్య,చిట్టి పాల రమేష్, యాకాల శీను,మట్ట స్వామి గౌడ్,జహంగీర్ ఖాన్,హెల్త్ డిపార్ట్మెంట్, ఆశా వర్కర్లు గర్భిణి స్త్రీలు గ్రామస్తులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది తదితరులు ఈ కార్యక్రమంలో ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు ,ఉప్పల వెంకటేష్ అభిమానులు, తదితరులు ,పాల్గొన్నారు.

# తాండూర్ లో మెగా జాబ్ మేళా సక్సెస్

- చదువుకున్న ప్రతి ఒక్క యువతి యువకులకు ఉద్యోగం ఇవ్వడమే నా లక్ష్యం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి..







నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 29 : వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక కన్వెన్షన్ లో మెగా జాబ్ మేళా ఈజిఎంఎం సహకారంతో నిర్వహించిన జాబ్ మేళా సక్సెస్ అయింది.దాదాపుగా 63 ప్రైవేట్ కంపెనీలలో 11 వేల ఉద్యోగాల కోసం సుమారు 4000 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వివిధ విద్యార్హతలు కలిగిన వ్యక్తులకు తమ సంస్థలో ఉద్యోగఅవ కాశాలను కల్పించారు.ఈ సందర్భంగా జాబ్ మేళాలో నియామకం అయిన అభ్యర్థులకు ఎమ్మెల్యే నియామక పత్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ జాబ్ మేళాలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. జాబ్ మేళా ద్వారా ఉద్యోగం పొందిన ప్రతి వ్యక్తి తన నైపుణ్యంతో ఉద్యోగంలో రాణించి, ఉపాధి అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, వివిధ కంపెనీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గాయత్రి నాదస్వర బృందంలో వివాహాది శుభకార్యములకు, గృహప్రవేశాలకు సన్నాయి మేళం లభ్యం



**కొత్త పేట్/నగర నిజం : కొత్తపేట్ డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ లో ప్రొప్రైటర్ ఎస్. రమణ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గాయత్రి నాదస్వర బృందంలో వివాహాది శుభకార్యములకు, గృహప్రవేశాలకు సన్నాయి లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 15 ఏళ్ల అపార అనుభవంతో సన్నాయి మేళం వాయిస్తున్నామని అన్నారు. మా దగ్గర సన్నాయి, డోలు తక్కువ ధరతో చేస్తామని అన్నారు. ఎవరికైనా వివాహాది శుభకార్యములకు గృహప్రవేశాలకు సన్నాయి మేళం కావాలనుకుంటే 9849472713, 9704141944 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.**

# హయత్ నగర్ వీరభద్ర నగర్ కాలనీలో మాస్టర్ కీడుస్ స్కూల్ ఘనంగా ప్రారంభం






హయత్ నగర్/ నగర నిజం : హయత్ నగర్, వీరభద్ర నగర్ కాలనీ, రోడ్ నెంబర్ 5 లో మాస్టర్ కీడుస్ స్కూల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీరభద్ర నగర్ కాలనీ కమిటీ సభ్యులు, గ్లోబల్ మైండ్ స్కూల్ చైర్మన్ నాగేంద్ర చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాస్టర్ కీడుస్ స్కూల్ 14 వ బ్రాంచ్ ప్రారంభించి విద్యారంగానికి అందించిన మరో విశిష్ట సేవగా పేర్కొన్నారు.స్కూలు నిర్వాహకులు నెల్లూరు మాధవి, అరుణ మాట్లాడుతూ నర్సరీ నుండి 5వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్న మాస్టర్ కీడుస్ స్కూల్‌లో విద్యార్థుల భద్రత, అభివృద్ధి , ప్రతిభా వికాసానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. స్కూల్ ప్రత్యేకతల్లో హైజానిక్, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, కిండర్ జాయ్, ఆక్టివిటీస్, రోబోటిక్, ఒలంపియాడ్ వంటి ఆధునిక శిక్షణా కార్యక్రమాలు, భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రాజెక్టులు, సృజనాత్మక శిక్షణలు ఉంటాయని వివరించారు.మాస్టర్ కీడుస్ స్కూల్ ద్వారా విద్యార్థులకు మౌలిక విలువలతో పాటు నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. పిల్లల్లో సాంఘిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా తరగతులు నిర్వహిస్తామని, ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా ప్రారంభమైన స్కూల్‌కు శుభాకాంక్షలు తెలిపి పిల్లల భవిష్యత్తుకు ఇది ఒక గొప్ప ఆరంభం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఏఆర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన స్కేటింగ్ సమ్మర్ క్యాంప్







తార్నాక /నగర నిజం: ఏఆర్ స్పోర్ట్స్ అకాడమీ సౌత్ లాలాగూడ తార్నాక ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 నుండి మే 29 వరకు కొనసాగిన స్కేటింగ్ సమ్మర్ క్యాంప్ గురువారం నాడుతో విజయవంతంగా ముగిసింది. ఇందులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగేష్ రెడ్డి, పల్లె విజయ్ కుమార్, మౌనిక రవి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా పిల్లలను స్కేటింగ్ వైపు ఎంతో ఉత్సాహంగా ప్రోత్సహించిన ఏఆర్ స్పోర్ట్స్ కోచ్ రవి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మున్ముందు ఈ క్రీడాకారులు మరిన్ని బహుమతులు అందుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కోచ్ రవి మాట్లాడుతూ ఏఆర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇదే విధంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ ముగించుకున్న ప్రతి ఒక్క క్రీడాకారుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్కేటింగ్ క్రీడతో పిల్లల్లో మానసిక శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. తమ పిల్లలను చదువుతో పాటు తల్లిదండ్రులు క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. కాగా అండర్ 5 నుండి విహాన్ష్ దొప్పల పుడి, పోనగంటి విశృత్, అండర్ 6 నుండి ప్రియాంషా రెడ్డి, పెద్దింటి మానస, మహమ్మద్ తహల, అండర్ 7 నుండి అడెపు వినయ్, పొన్నగంటి అనిరుద్, చిట్యాల అరన్ జోసఫ్, సోఫియా ఫిర్దోస్, అండర్ 8 నుండి పల్ల రితివిక్ కేన్, లిహన్ నిదమనూరి, కె.ఎ వృషిని మాయ, అండర్ 9 నుండి మహమ్మద్ హామీద్, అండర్ 10 నుండి శ్రీహన్ క్రిష్ మంద, షేక్ అర్హాన్ హుస్సేన్, రొచ్చెల్లే పల్లె, అండర్ 11 నుండి చిట్యాల దివేష్, నాఫెయానాజ్, అండర్ 12 నుండి ప్రణీత్ రాజ్ దాసరి, అండర్ 13 నుండి అలీనా మస్రూర్ విజేతలుగా నిలిచారు.

# లుక్ చారిటీ హైదరాబాద్ టీం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ







అబ్దుల్లాపూర్‌మెట్ / నగరనిజం: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలం తారామతిపేట గ్రామంలోని ఇమ్మానియేల్ ఆశ్రమంలో లుక్ చారిటీ హైదరాబాద్ టీం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. హైదరాబాద్ టీం ఎం. పురుషోత్తం రావు నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, స్టేషనరీ అందించేందుకు ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ రెడ్డి, ఎం. పురుషోత్తం రావు, సురేందర్, రవీందర్ రావు, జగన్, శ్వేత, విద్య, శ్రీకళ, భీమయ్య, యల్లయ్య, నాగేశ్వర్ రావు, దామోదర్ హాజరై, విద్యార్థులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా ఎం. పురుషోత్తం రావు, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ సేవా కార్యక్రమం చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, పేద విద్యార్థులకు, అనాథ పిల్లలకు భరోసా కల్పించడం మన సమాజపు కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ చిన్న సహాయంతో వారికి తమ చదువుకు మార్గం సులభతరం అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. లుక్స్ చారిటీ ద్వారా పేద విద్యార్థులకు అండగా నిలిచేలా తమ టీం కృషి చేస్తోందని చెప్పారు. లుక్‌లో చేరినప్పటి నుంచి తన జీవితంలో పెద్ద మార్పు వచ్చిందని, తమ టీం ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు ముందుండి పనిచేస్తుందని తెలిపారు. చిన్నారుల భవిష్యత్తుకు దోహదపడేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికీ స్ఫూర్తిగా నిలవాలని, సమాజంలోని ప్రతీ ఒక్కరు చిన్న చిన్న సహాయాలతో పెద్ద మార్పులు తీసుకురావచ్చని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు - టి డబ్ల్యూజెఎఫ్- పోరాటం ఆగదు

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు మామిడి సోమయ్య






వనపర్తి జిల్లా నగర నిజం మే 29: టి డబ్ల్యూ జె ఎఫ్ వనపర్తి జిల్లా సన్నాహక సమావేశం గురువారం నాడు వనపర్తి పట్టణం తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్లు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ నేటి సమాజానికి జర్నలిజం అనేది అవసరమని, జర్నలిస్టు అనేవారు రాజకీయ నాయకులకు వత్తాసు పలకడం కాదు ప్రజల పక్షాన, జర్నలిస్టుల పక్షాన నిజమైన జర్నలిస్టులు నిలబడాలని వారు అన్నారు. ఉపాధ్యక్షులు బండి విజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్గా పిలువబడే జర్నలిజం, నేడు సంఘాల రూపంలో ఏర్పడి కొంతమంది వ్యక్తులు కొన్ని సంఘాలు అధికార పార్టీలకు అమ్ముడపోతున్నాయని, ఫెడరేషన్ అనేది నిటారుగా నిలబడి జర్నలిస్టుల పక్షాన కొట్లాడుతుందని, ఈ జర్నలిస్టు ఫెడరేషన్ అనేది కులాలకు మతాలకు అతీతంగా పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఆర్థిక కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు హుస్సేన్, కార్యదర్శి శేఖర్ తో పాటు వివిధ మండలాల బాధ్యులు జర్నలిస్టు ఫెడరేషన్ లో నూతనంగా సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

- బషీరాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొనిగేరి నర్సింలు..



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 29:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించి అన్ని సంక్షేమ పథకాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే అమలు చేయాలని బషీరాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొనిగేరినర్సింలు అన్నారు. ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇప్పటివరకు 75 సంవత్సరకాలంలో ఎస్సీ రిజర్వేషన్ ద్వారా షెడ్యూల్ కులాలో ఒక కులామే అన్ని సంక్షేమ పథకాలను విద్యా ఉద్యోగ ఉపాధి రంగంలో అనుభవించడం జరిగిందని గత 75 సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాదిగ ఇతర నిరుపేద ఎస్సి కులాల ఉపాధి అవకాశాలు పొందలేకపోయారు. ఇటువంటి తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ వర్గీకరణ చట్టం ద్వారానే రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకంలో వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి మంత్రులు ప్రకటించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో ఏవైతే ఉన్నాయో రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ అభివృద్ధి కోసం చేపట్టిన రుణాలు ఎస్సీ వర్గీకరణ ప్రకారమే అధికారులు ప్రజాప్రతినిధులు అమలు చేయవలసిన అవసరం ఉందని ఎస్సీ వర్గీకరణ ప్రకారం రుణాలు మంజూరు చేస్తే ఎస్సీ లోని నిరుపేద కులాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా ఎస్సీ కులాలకు ఎస్సీ వర్గీకరణ దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రజా ప్రతినిధులను కోరుతున్నామని బషీరాబాద్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నరసింహులు అన్నారు.

# భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి

- పరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు చేపట్టాలి
- చట్టాన్ని అతిక్రమిస్తున్న జిల్లా అధికారులు
- బిజెపి రాష్ట్ర నాయకుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్



వనపర్తి జిల్లా: నగర నిజం మే 30 వనపర్తి జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న రోడ్డు వెడల్పు పనులలో నివాసం ఉంటున్న ఇండ్లు విలువైన ప్లాట్లు.కోల్పోతున్న బాధితులకు భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆ తర్వాతనే పనులు ప్రారంభించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఈ గురువారం నాడు డిమాండ్ చేశారు. గతంలో కూడా ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు అస్తవ్యస్తంగా దౌర్జన్యంగా బెదిరిస్తూ ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా బాధితులకు పునరావసం కల్పించకుండా రోడ్డు వెడల్పు చేశారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన చట్టాలు ఉన్నప్పటికీ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయని ప్రభుత్వాలకు జిల్లా అధికార యంత్రాంగం కూడా వత్తాసు పలుకుతూ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని అందువల్లనే పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వనపర్తి లో చేపట్టిన రోడ్డు వెడల్పు పనుల మాదిరిగానే పెబ్బేరు మండల కేంద్రంలో కూడా రోడ్డు వెడల్పు పనులు చేపట్టడానికి జిల్లా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని పెబ్బేరు మండల కేంద్రంలో కూడా రోడ్డు వెడల్పు బాధితులకు ముందుగా పరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 200 ప్రకారం రోడ్డు వెడల్పులో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలని భూసేకరణ చట్టం 2013 ప్రకారం పరిహారం ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయని ఆయన అన్నారు. సరియైన పరిహారం చెల్లించకుండా పౌరుల నుండి భూమిని సేకరించే అధికారం ప్రభుత్వాలకు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆస్తి హక్కు ఇప్పటికీ రాజ్యాంగపరమైన హక్కుగా గుర్తించిందని పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వాలు భూసేకరణ చెల్లదంటూ రోడ్డు వెడల్పు కోసం సేకరించవలసిన భూమికి గాను పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని కూడా ఆయన అన్నారు. భూ సేకరణ చట్టం ఎల్ ఏ ఆర్ ఆర్ 2013 ప్రకారం భారతదేశంలో ఈ చట్టం అమలయిందని భూ యజమానుల హక్కులను రక్షించడం వారి ఆస్తి భూమి వంటి విలువైన ఆస్తులకు న్యాయమైన పరిహారం పొందేలా చూడాలనే లక్ష్యంతో ఈ చట్టం రూపొందించారని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం భూసేకరణ ప్రక్రియ నియంత్రించడానికి భారత పార్లమెంటు భూ సేకరణ చట్టాన్ని రూపొందించింది అని కూడా ఆయన అన్నారు. భూముల కొరకుతున్న యజమానులకు ఇల్లు స్థలాలు ఇండ్లు ఇతర ఆస్తులు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారంతో పాటు ఇతర ప్రాంతాలలో పురాణవాసం కల్పించాలని ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ రోడ్డు వెడల్పు పనులలో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఎలాంటి పునరావాసం కల్పించకుండా మొక్కుబడిగా గత ప్రభుత్వం నష్టపోయిన బాధితులను నరకం చూపిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు భరోసా ఇవ్వవలసిన ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించి బెదిరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లాలో ప్రస్తుతం పెబ్బేరు మండల కేంద్రంలో చేపట్టడానికి చేస్తున్న రోడ్డు వెడల్పు కంటే ముందే పరిహారం చెల్లించాలని గతంలో వనపర్తిలో నష్టపోయిన రోడ్డు వెడల్పు బాధితులను అన్ని రకాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని చేయాలని ఆయన సూచించారు.

# నేడు ఎంఎంఆర్ గార్డెన్‌లో మేకల లలిత ముదిరాజ్ దశదినకర్మ

- దశదినకర్మకు హాజరుకావాలని ముదిరాజ్ సంఘం నేత మేకల పవన్ కుమార్ ముదిరాజ్, మేకల బాలకృష్ణ ముదిరాజ్ విజ్ఞప్తి







రాజేంద్రనగర్, మే 29(నగరనిజం ప్రతినిధి): ఇటీవల అనారోగ్యంతో మృత్యువాత పడ్డ తమ తల్లి మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ దశదినకర్మ కార్యక్రమం శుక్రవారం నాడు జరుగుతుందని మధురానగర్ కాలనీకి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మేకల పవన్ కుమార్ ముదిరాజ్, మేకల బాలకృష్ణ ముదిరాజ్ అలియాస్ చిన్న (సినీ నటుడు) ప్రకటించారు. శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ లో శుక్రవారం మధ్యాహ్నం 1 నిర్వహించే దశదినకర్మ కార్యక్రమానికి ఆత్మీయులంతా హాజరుకావాలని వారు గురువారం నాడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో మృత్యువాత పడ్డ మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ సినీ నటుడు మేకల బాలకృష్ణ ముదిరాజ్ కు స్వయానా తల్లి. గత కొంతకాలంగా ఆరోగ్యంతో బాధపడుతున్న మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ వారం రోజుల క్రితం మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎంఆర్ గార్డెన్ లో మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ దశదినకర్మ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు ఆమె కుమారులు మేకల పవన్ కుమార్ ముదిరాజ్, మేకల బాలకృష్ణ ముదిరాజ్ అలియాస్ చిన్న (సినీ నటుడు) తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహించే ఈ కార్యక్రమంలో అభిమానులు, ఆత్మీయులు అందరూ పాల్గొని దివంగత తమతల్లి మేకల లలిత ముదిరాజ్ కు ఘనంగా నివాళి అర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.



**ఇబ్రహీంపట్నం / నగరనిజం : కడపలో జరిగిన మహానాడు బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ నుండి తరలిన మున్సిపల్ టీడీపీ అధ్యక్షులు మెట్టు దామోదర్ రెడ్డి, టీడీపీ నాయకులు అరుణ్, మురళీ, శేఖర్, కృష్ణ, తదితరులు పాల్గోన్నారు.**

# శంషాబాద్ వద్ద ఔటర్‌పై నుండి కంటైనర్ బోల్తా

- డ్రైవర్ తో పాటు క్లీనర్ కు తీవ్ర గాయాలు
- కేరళ నుండి శంషాబాద్ మీదుగా గచ్చిబౌలి వైపు వెళుతుండగా ప్రమాదం
- డ్రైవర్ నిద్ర మత్తు లోకి జారుకోవడంతో ప్రమాదం





రాజేంద్రనగర్, మే 29(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పై నుండి ఓ కంటైనర్ లారీ అదుపుతప్పి పల్టీ కొట్టింది. డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ తో పాటు క్లీనర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శంషాబాద్ పరిధి లోని రాల్లగూడ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులో గురువారం ఉదయం చోటుచేసుకుంది. శంషాబాద్ ఆర్జీఐ ఏ పోలీసుల కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం 6-40 గంటల సమయంలో శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా గచ్చిబౌలి వైపు వెళ్తున్న కంటైనర్ లారీ (కెఎ 10,ఏ 9205) రాల్లగూడ సమీపంలోకి రాగానే అదుపుతప్పి ఔటర్ రింగ్ రోడ్ పై నుండి సర్వీస్ రోడ్డులో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ ఆసిమ్ తో పాటు క్లీనర్ యాషస్ కు తీవ్ర గాయాలయ్యాయి. కంటైనర్ లారీ ఔటర్ రింగ్ రోడ్డు పై నుండి సర్వీస్ రోడ్డు లో పడిపోవడంతో చెట్లు విరిగి సర్వీస్ రోడ్డులో పడిపోయాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పెట్రోలింగ్ సిబ్బంది, ఆర్.జి.ఐ.ఏ పోలీసులతో పాటు ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ మేరకు క్షతగాత్రులను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదానికి లారీ డ్రైవర్ నిద్ర మత్తు లోకి జారుకోవడమే ప్రధాన కారణంగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి ముందు కంటైనర్ లారీ ఔటర్ రింగ్ రోడ్డు పైన 100 మీటర్ల దూరం నుండి డివైడర్ ను ఢీ కొట్టుకుంటూ పైనుండి కిందకు పల్టీ కొట్టినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు.





# పద్మశ్రీ మందకృష్ణకు చిలకమర్రి అభినందనలు

- ఫోన్ చేసి మందకృష్ణ మాదిగకు అభినందనలు తెలిపిన ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ





రాజేంద్రనగర్, మే 29(నగరవిజం ప్రతినిధి):పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ కు గురువారం నాడు చిలకమర్రి నరసింహ ఫోన్ చేసి అభినందనలు తెలియజేశారు. వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకోవడం అభినందనీయం అన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో అనేక అవమానాలను ఎదుర్కొన్న మందకృష్ణ మాదిగ చివరకు భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ లక్ష్యాన్ని సాధించడం చారిత్రక ఘట్టమని చిలకమర్రి నరసింహ ప్రశంసించారు. వర్గీకరణతో పాటు అనేక సామాజిక అంశాలపై మందకృష్ణ మాదిగ పోరాడి విజయం సాధించడం అభినందనీయం అన్నారు. 30 ఏళ్ల లక్ష్యాన్ని ముద్దాడిన తరుణంలో చారిత్రాత్మక పద్మశ్రీ అవార్డును మందకృష్ణ మాదిగ ఆదుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం నాడు స్వయంగా మందకృష్ణ మాదిగకు ఫోన్ చేసిన చిలకమర్రి నరసింహ.... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.

NN
NEWS
నగరనిజం

# టీజేఎఫ్ సభకు జర్నలిస్టులు భారీగా తరలిరావాలి

- టీయూడబ్ల్యూజే ( హెచ్ - 143 ) జిల్లా నాయకులు మహేందర్
- ఇబ్రహీంపట్నంలో టీజేఎఫ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం, మే 29 ( నగరనిజం ) : నగరంలో నిర్వహించనున్న టీజేఎఫ్ సభకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలిరావాలని టీయూడబ్ల్యూజే ( హెచ్ - 143 ) జిల్లా నాయకులు చెరుకూరి మహేందర్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీజేఎఫ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెరుకూరి మహేందర్, చెరుకూరి రాజు మాట్లాడుతూ... ఈ నెల 31న నగరంలోని జలవిహార్ లో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ద్వారా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమానికి జర్నలిస్టు సోదరులు భారీగా తరలిరావాలని కోరారు. 25 ఏళ్ల క్రితం తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఏర్పడి ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిందన్నారు. 25 ఏళ్లుగా టీజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వివరించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, హక్కుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన ఏకైక సంఘం కేవలం టీజేఎఫ్ సంఘం అన్నారు. కావున 31న నగరంలో నిర్వహించనున్న టీజేఎఫ్ సభకు జర్నలిస్టులు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పి.వెంకటేష్, పి.క్రాంతి, బాబు, కృష్ణ యాదవ్, సంతోష్, నరేందర్, శ్రీనివాస్, యాదగిరి, మహేష్, చారి, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

# ' ఎమ్మెల్యే ' మల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- లేదంటే లోయపల్లి గ్రామం నుండి గాంధీభవన్ వరకు పాదయాత్ర చేపడతాం
- ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు



ఇబ్రహీంపట్నం, మే 29 ( నగరనిజం) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి వర్గంలో చోటు కల్పించాల్సిందేనని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి మాత్రం ఈ ప్రాంతం ఆమడ దూరంలో ఉందని వాపోయారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవచూపకపోవడం సిగ్గు చేటన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే నేటికీ కనిపిస్తుందని చెప్పారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. అపార అనుభవం కలిగిన వ్యక్తి మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి మల్ రెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని అధిష్ఠానాన్ని కోరారు. ఎంతో అనుభవం కలిగిన ఎమ్మెల్యే మల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. గతంలో రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేశారని గుర్తు చేశారు. మంత్రి పదవి కేటాహిస్తే రానున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే సత్తాగల నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని అధిష్టానాన్ని ఆయన కోరారు. మంత్రి వర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా చోటు దక్కతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లేదంటే మంచాల మండలం లోయపల్లి గ్రామం నుండి గాంధీభవన్ వరకు ఎడ్లబండితో పాదయాత్ర చేపడతామని ఆయన హెచ్చరించారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలి
- ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు



ఇబ్రహీంపట్నం, మే 29 ( నగరనిజం ) : జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. స్టేజీని పూలతో అందంగా అలకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ సునీల్, జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE